www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 2, డిసెంబర్ 2024 పేజీలు: 04



# చెంచుపెంటల్లో దుప్పట్లు పంపిణీ

- సిబిఎం ట్రస్ట్ సహకారంతో పంపిణీ చేసిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

5వ పేజీలో..

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి
# రంగం సిద్ధం

- క్రీడాకారుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



5వ పేజీలో..



నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 29, నవంబర్ 2024 పేజీలు: 04

వనపర్తిలో రేవంత్ మిత్ర మండలి పేరిట

వసూళ్ల దందా?

రైతులకు



## ఫోకస్ న్యూస్ కథనంతో
# కలవరం

- ఫోకస్ న్యూస్ కథనంతో ఉలిక్కిపడిన బ్లాక్ మెయిల్ డ్రింకర్

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తిలో ఏకంగా సీఎం రేవంత్ మిత్రమండలి పేరిట రాజకీయ పదవులు, అధికారుల బదిలీలు చేయిస్తామని తీవ్ర స్థాయిలో వసూళ్లకు మిగతా 2లో..

# భారీ ఎన్‌కౌంటర్
## ఏడుగురు మావోయిస్టుల మృతి





ములుగు, (నేటి ఫోకస్ న్యూస్ బ్యూరో)–డిసెంబర్ 01:

ఏటూరునాగారం మండలం చెల్పాక వద్ద జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఇల్లందు–నర్సంపేట ఏరియా కమిటీ దళంగా పోలీసులు గుర్తించారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారిలో ఇల్లందు–నర్సంపేట ఏరియా పార్టీ కార్యదర్శి, తెలంగాణ స్టేట్ మిగతా 2లో..

# ‘ఫోకస్ న్యూస్’ కథనంతో కలవరం

(మొదటిపేజీ తరువాయి..)

పాల్పడుతూ విందు, వినోదాలతో అనునిత్యం విలాసవంతమైన జీవితం గడుపుతూ మిత్రమండలి పేరిట బ్లాక్ మెయిల్ డ్రింకర్ చేస్తున్న వసూళ్ల దందా కథనం వనపర్తి జిల్లాలో కలవరం సృష్టించింది. ఈనెల 29న ఫోకస్ న్యూస్ ఈ కథనం ప్రచురించడంతో జిల్లా వ్యాప్తంగానే కాకుండా ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాద్‌లో నివసించే వనపర్తి ప్రాంతవాసులు రెండు రోజులపాటు ఫోకస్ న్యూస్ కథనాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా షేర్ చేసుకుని తీవ్రంగా చర్చించుకున్నారు. అలాగే రాజకీయ నాయకుల నుంచి మొదలుకొని పోలీసు ఉన్నతాధికారులు, ఇంటెలిజెన్స్ పోలీసులు, సీఎం అత్యంత సన్నిహితుల వరకు ఈ కథనం ఉలిక్కిపడేలా చేసింది. వసూళ్ల దందాకు పాల్పడుతున్న సదరు బ్లాక్ మెయిల్ డ్రింకర్ ఉదంతాలను కళ్ళకు కట్టినట్లుగా వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టడంతో


www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 29, నవంబర్ 2024
పేజీలు: 04
వనపర్తిలో రేవంత్ మిత్ర మండలి పేరిట
వసూళ్ల దందా?
రైతులకు

విషయం సీఎం రేవంత్ రెడ్డి సోదరుడితోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆరా తీయడంతో వసూళ్ల దందా నిజమేనని తెలిసిపోయింది. సదరు బ్లాక్మెయిల్ డ్రింకర్ మద్దతు దారు సీఎం సోదరుడికి ఫోన్ చేయగా గుర్తు తెలియని వ్యక్తులనంతా తన ముందు కూర్చోబెట్టి అనవసర వివాదాల్లోకి నెట్టడం సరికాదని, మీ తీరు వల్ల ఇంటలిజెన్స్ నివేదికలు సీఎం ముందుకు వెళ్తాయని అక్కడ మీకు శాశ్వతంగా గేట్లు మూస్తారని తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసి చివాట్లు పెట్టినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రజల కోసం తాము పని చేస్తుంటే విందులు, వినోదాలకు, వసూళ్ల దందాకు తెరలేపితే మా పేరు ప్రతిష్టలకు భంగం కలిగేలా వ్యవహరించడం తగదని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదే విషయమై పలువురు మిత్రమండలి సభ్యులు ఒకరిద్దరి వల్ల తమకున్న పలుకుబడి పోయిందని తమను అమితంగా ప్రేమించే సీఎం సోదరుడుకి తమ ముఖం చూపించలేని స్థితిలో ఉన్నామని మదన పడుతున్నట్లు వనపర్తిలో విస్తృత ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చిన ఫోకస్ న్యూస్ ప్రతినిధిపై అధికారుల నుండి రాజకీయ నాయకుల వరకు ప్రశంసలు అందడంతో పాటుగా వసూళ్ల దందాకు పాల్పడే వ్యక్తికి శాశ్వత ఫుల్‌స్టాప్ పడే అవకాశం ఏర్పడిందని హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# భారీ ఎన్‌కౌంటర్







పోలీసులు అతిసమీపంలోకి రావడంతో కాల్పులు ప్రారంభించారు. పోలీసులు కూడా ఫైరింగ్‌కు దిగారు. సుమారు 15 నిమిషాల పాటు ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసులకు చిక్కకుండా బద్రు టీం తప్పించుకుంది. అయితే ఈ సారి మాత్రం పోలీసులు పక్కా సమాచారం, వ్యూహంతో మావోయిస్టులపై తుపాకీ తూటాలతో దాడి చేశారు.



(మొదటిపేజీ తరువాయి..)

కమిటీ మెంబర్ కుర్సం మంగు అలియాస్ భద్రు(35) అలియాస్ పాపన్న, ఏటూరునాగారం మహదేవ్ పూర్ ఏరియా కమాండర్ ఈగోలపు మల్లయ్య అలియాస్ మధు(43)తో పాటు దళ నాయకులు ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), దళ సభ్యురాలు ముస్సాకి జమున(23), జైసింగ్(24), కిషోర్(22), కామేష్(23) ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున పోలీస్ కూంబింగ్ దళాలకు చెల్పాక వద్ద ఎదురుపడటంతో ఎదురు కాల్పులు మొదలయ్యాయి. కాల్పుల అనంతరం పోలీసులు ఘటనా స్థలంలో ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. రెండు ఏకే-47 రైఫిల్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దళ కమాండర్ బద్రుతో పాటు మరో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. బద్రుపై రూ.20లక్షల రివార్డు ఉంది. గుత్తికోయ సామాజికవర్గానికి చెందిన బద్రు స్వస్థలం ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా చెరమంగి. ఏగోళపు మల్లయ్య అలియాస్ మధుది పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామం. ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ స్వస్థలంబీజాపూర్ జిల్లా ఉసూర్ గ్రామం. అలాగే మిగతా నలుగురు మావోయిస్టు సభ్యులైన ముస్సాకి జమున, జైసింగ్, కిషోర్, కామేష్‌లు కూడా ఛత్తీస్‌గడ్‌కు చెందినవారే కావడం గమనార్హం.

## అంతా యువరక్తమే..!

మృతి చెందిన ఏడుగురు మావోయిస్టులలో 24ఏళ్లలోపు ఉన్న వాళ్లు ఐదుగురు ఉండటం గమనార్హం. దశాబ్దన్నర కాలం తర్వాత ములుగు జిల్లాలో జరిగిన భారీ ఎన్ కౌంటర్ ఇదే. పోలీసు ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారనే నెపంతో నవంబర్ 21అర్ధరాత్రి సమయంలో ములుగు జిల్లా వాజేడులో పెనుగోలు కాలనీలో పేరూరు పంచాయతీ కార్యదర్శి ఉయికా రమేశ్, ఆయన సోదరుడు ఉయికా అర్జున్‌ను మావోయిస్టులు హతమార్చారు. వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరిట మావోయిస్టులు రెండు లేఖలను మృతదేహాల వద్ద వదిలి వెళ్లారు. ఈ ఘటన ములుగు జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ఏటూరునాగారంలో ఆదివాసీలు మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ సైతం నిర్వహించారు. శనివారం ఏటూరునాగారం, వెంకటపూర్, వాజేడుల్లోనూ మావోయిస్టులకు వ్యతిరేకంగా బ్యానర్లు వెలిశాయి.

## బద్రు కోసం ఏళ్లుగా అన్వేషణ.. పక్కా సమాచారంతో అటాక్

ములుగు జిల్లా ఏటూరునాగారం, వాజేడు, నూగూరు వెంకటాపురం అడవుల్లో మావోయిస్టు దళాలు సంచరిస్తున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం చేరింది. ఈ నేపథ్యంలో పెనుగోలు ఘటన తర్వాత కూంబింగ్‌ను తీవ్రతరం చేశారు. స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ బలగాలు అడవిని జల్లెడపడుతున్నాయి. ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల యాక్షన్‌టీం కమాండర్‌గానూ పనిచేసిన బద్రు 2022లో 20రోజులు తాడ్వాయి అరణ్యంలో సంచరిస్తున్నట్టు నిఘావర్గాలు నాడు పసిగట్టాయి. ఆ సమాచారంతో స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ బలగాలు అడవిని జల్లెడపట్టాయి. వీరాపూర్ అటవీ ప్రాంతంలో దళాలు సేదతీరుతున్న సమయంలో పోలీసులు అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తుండగా సెంట్రీ టీం అప్రమత్తమైంది. మావోయిస్టులు డెన్‌ను ఖాళీ చేసే క్రమంలో నిత్యావసరాలు, సామగ్రిని వదిలేసి వెళ్లారు. అయితే కూంబింగ్ నిర్వహిస్తున్న




# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) డిసెంబర్ : 1

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలో గురు స్వామి చిన్న మైల్ మల్లికార్జున రెడ్డి, చిన్న మైల్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి రెడ్డి గురు స్వామి ఉమామహేశ్వర స్వామి సమక్షంలో శబరగిరీసా అయ్యప్ప స్వామి మహా పడిపూజ శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి కుటుంబ సభ్యులు హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి 18 మెట్ల పడి పూజ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అనేకమంది అయ్యప్ప భక్తులు శరణు ఘోషతో పడి



కార్యక్రమాన్ని తిలకించడం జరిగింది. ఈ పడి పూజకు పెద్ద మైల్ గోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలకూరు రాజశేఖర్ రెడ్డి, రాములు, ఈర్ల రాజు, గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సునీత లక్ష్మారెడ్డి శంకర్ యాదవ్ , టిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ చెన్నబసవేశ్వర స్వామి వారినీ దర్శించుకున్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి

నేటి బోకస్ న్యూస్ ప్రతినిధి ( నాగలిగిద్ద ) డిసెంబర్ : 1

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్ద మండల పరిధిలోని మావినెల్లి గ్రామం లో ప్రసిద్ధి గాంచిన దేవాలయం శ్రీ చెన్నబసవేశ్వర స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ళ సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు చెన్నబసవేశ్వర స్వామి నూతన దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గుండె రావు పాటిల్, బసవేశ్వర్,మనోహర్ పాటిల్, మావినెల్లి గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గ ఆలయంలో గణపతి హెూమం

### అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం

### ఆలయ కమిటీ చైర్మన్, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ కంటోన్మెంట్ డిసెంబర్ 01:

కార్తీక మాసం అమావాస్యను పురస్కరించుకొని, బోయిన్ పల్లి అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డ్ సమీపంలోని, శ్రీ కనకదుర్గ దేవాలయంలో అమావాస్య మహా అన్నదానం నిర్వహించడం జరిగిందని, ఆలయ కమిటీ చైర్మన్, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ కమిటీ చైర్మన్, మక్కల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మక్కల సత్యనారాయణ మాట్లాడుతూ... ఉదయం గణపతి హెూమం, అమ్మవారికి అభిషేకం నిర్వహించడం జరిగిందని, అయ్యప్ప భక్తుడు కె. వీరయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష, భక్తులకు అన్నదానం చేపట్టడం జరిగిందని చెప్పారు. గత 20 సంవత్సరాల క్రితం కనకదుర్గ అమ్మవారు ఇక్కడే ఏర్పడిందని, అప్పటినుండి నేటి వరకు అమ్మవారిని కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు.

గత 4 సంవత్సరాల నుండి, సొంత నిధులతో, గుడి కమిటీ సభ్యుల సహకారంతో ప్రతి అమావాస్యకు భక్తులకు అన్న ప్రసాదం నిర్వహిస్తున్నామని అన్నారు. అమ్మవారి అనుగ్రహం ఉన్నందున భక్తులు వేలమంది హాజరవుతున్నట్లు తెలిపారు. సుమారుగా 600 మంది భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కూడా అమ్మవారు అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్లు ఐక్యతతోనే అభివృద్ధి : జిల్లా అధ్యక్షుడు సుప్పాల శ్రీనివాస్



ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట(టౌన్) డిసెంబరు :1

ఫోటో వీడియో గ్రాఫర్స్ ఐక్యతతోనే అభివృద్ధి చెందుతారని జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుప్పాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక విద్యా భారతి పాఠశాలలో వీడియో గ్రాఫర్ల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో జిల్లాలోని మండల పిఎస్టిలు హాజరైనారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు సు పాలశ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్ కుటుంబ సభ్యులకు జిల్లాలోని పీఎస్టీలకు మరియు అన్ని మండలాల పట్టణ పి ఎస్ టి లకు తెలియజేయడం ఏమనగా రాష్ట్ర అసోసియేషన్ శాశ్వత సభ్యత్వ నమోదు గడువును అన్ని జిల్లాల మండలాల పి ఎస్ టి లు మరియు సభ్యుల కోరిక మేరకు ఈనెల 10వ తారీకు వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఫోటో వీడియో గ్రాఫర్ లు పెండ్లిలలో బిజీగా ఉండడం వలన పొడిగించమని కోరడం జరిగింది కావున మీ అందరి కోరిక మేరకు సభ్యత్వ నమోదు గడువును పొడిగించడం జరిగిందని. తదుపరి11. 12. 2024 తర్వాత శాశ్వత సభ్యత రుసుము 5000 గానే ఉంటుందని కావున దయచేసి ప్రతి సభ్యుడు గమనించాలన్నారు. మళ్లీ జిల్లా సమావేశం జనవరి 5న2025 లో ఉంటుందనారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ప్రభాకర్. జిల్లా సంయుక్త కార్యదర్శి మోహన్ కొండాపూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్. జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్. కర్ణాకర్. మునిపల్లి మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్ పుల్కల్ మండల అధ్యక్షులు పుట్టి బాలరాజు. జిల్లా ముఖ్య సలహాదారుడు మంత్రి రాజేందర్. జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు రాజు. మునిపల్లి మండల ఫోటోగ్రాఫర్ మల్లేశం. తదితర ఫోటో వీడియో సంగం సభ్యులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలందిచాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 01

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. తాజాగా డీఎస్సీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువులు సాధించిన పలువురుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని హరిపిరాల గ్రామంలో సత్కరించారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన మాచర్ల మమత, కోట తేజస్విని, వల్లపు స్రవంతి, గుండ్ల అనుష, కూరపాటి అనిత,పోతుకునూరి వినోద్ కుమార్, అనబత్తుల సందీప్, గుండ్ల మురళి లను శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ... ..సమాజంలో అన్ని రంగాల్లో స్థిరపడే వారికి ఉపాధ్యాయ రంగమే కీలకమని తెలిపారు. సమాజం సన్మార్గంలో నడవడానికి ఈ రంగం దోహద పడుతుందన్నారు. పేద బిడ్డలకు ఉత్తమ విద్య అందించి వారిని అత్తమ్మ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేయడానికి ఒక వరమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబు దారీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వల్లపు యాకందర్, నాయకులు గద్దల మధు, గద్దల వెంకటేష్, రావుల రణధీర్ రెడ్డి, బొంపల్లి రాము, చిన్న అబ్బయ్య, సారయ్య, కె.రమేష్, బుద్ధారపు రమేష్ పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### -ఎంఈఓ మద్దిలేటి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:





తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన కార్యక్రమాలపై ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ మద్దిలేటి తెలిపారు. ఈ సందర్భంగా మీడియం వారిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఇంగ్లీషు మీడియంలో ప్రతిభ హై స్కూల్ వనపర్తికి చెందిన ప్రేమ్ సాయి, లిటిల్ బర్డ్స్ హై స్కూల్ కు చెందిన నాజరిన్ చాణక్య హై స్కూల్ విద్యార్థి అక్షర ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో విజయం సాధించారు. తెలుగు మీడియంలో జెడ్పి హైస్కూల్ వనపర్తికి చెందిన అబ్దుల్ ఆదిల్, జెడ్ పి హై స్కూల్ గర్ల్స్ పాఠశాలకు చెందిన గీత దుర్గా, జడ్పీ హైస్కూల్ తెలుగువాడకు చెందిన లిఖిత లు వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులకు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, డిసీఈబి సెక్రటరీ సూర చంద్రశేఖర్, ఎసిజిఈ గణేష్ కుమార్, ఏఎంఓ మహానంది జిసిడిఓ శుబలక్ష్మి, గోపాల్పేట ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, జిహెచ్ఎం శంకరయ్య, వరలక్ష్మి, డీఎస్ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం అమావాస్య అన్నదానాలు

**దేవాలయాలకు దాతలు సహకరించాలి : జంపన్న.**

**దాతలు ముందుకు వస్తే మరి ఎంతోమంది భక్తులకు అన్నప్రసాదం అందిస్తాం: ఆలయ కమిటీ.**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 01:

కార్తీక మాసం అమావాస్యను పురస్కరించుకొని, కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాపూజీ నగర్ లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో, చిన్న తోకటలోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో, జయనగర్ లోని శ్రీదేవి నల్ల పోచమ్మ దేవాలయాలలో, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమానీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, హాజరై ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాపూజీ నగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో భావన కాలనీకి చెందిన హనుమంతరావు, పాల అనుగీత కుటుంబ సభ్యులు అన్నదాన దాతలుగా సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించి, మరి ఎంతోమందికి భక్తులకు అన్నదానం చేయడానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్వాహకులు జాజుల క్రాంతి, ప్రేమ్ కుమార్ ముదిరాజ్ లు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతలు ముందుకు వస్తే మరెంతోమంది భక్తులకు అన్నప్రసాదం అందిస్తామని తెలిపారు. అరుణ్ యాదవ్ మాట్లాడుతూ.... బోయిన్ పల్లిలో వివిధ ఆలయల నిర్వాహకులు ప్రతి అమావాస్యకు భక్తులకు అన్నదానం చేపట్టడం అభినందనీయమని అన్నారు. తన సొంత నిధులతో 45 దేవాలయాలకు సిసి కెమెరాలు



ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, రామారావు, దుర్గయ్య, కంపెల్లి శ్రీకాంత్, టిఎన్ శ్రీనివాస్, టీంక్ గౌడ్, చిన్న తోకట దేవాలయం చైర్మన్ జాజుల విఠల్ రావు విజయలక్ష్మి, జాజుల సాయి, లక్ష్మి, నర్సింగ్ రావు, పరమేష్, వెంకట్ చారి, పవన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో, మేకల అమన్ జన్మదిన వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్,మధిర మాగి ముఖేష్:

మధిర పట్టణంలో గల ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నందు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మరియు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ కుమారుడు మేకల ఆమన్ జన్మదిన వేడుకలు ఆర్కే ఫౌండేషన్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నా కుమారుని పుట్టినరోజు వేడుకలు ఆర్కే ఫౌండేషన్ లో ఇంతమంది వృద్ధులు అనాధల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ ని, వారి సతీమణి దోర్నాల జ్యోతి ని ఇంత మంది అనాధలు చేరదీసి ఎంతో ప్రయాసపడి నడిపించడం మామూలు విషయం కాదని కాబట్టి, వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మేకల కోటేశ్వరి మేకల ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన మండల కమిటీల నిర్మాణ సదస్సు

**-నూతన మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బొడ్డు అనిల్ మాదిగ ఎన్నిక., అధికార ప్రతినిధిగా ఇరుకు రమేష్ మాదిగ.**

**-నూతన మండల ఎంఎస్పి అధ్యక్షులుగా పడిశాల నాగేశ్వరరావు మాదిగ ఎన్నిక, అధికార ప్రతినిధిగా కట్టకూరు సురేష్ మాదిగ.**

**-మాదిగ యువసేన మండల అధ్యక్షులుగా నారపోంగు జానీ ఎన్నిక, అధికార ప్రతినిధిగా నారపోంగు వాసు మాదిగ.**

**-ముఖ్య అతిథిలుగా పాల్గొన్న జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ , తూరుగంటి అంజయ్య మాదిగలు..**

నేటి ఫోకస్ న్యూస్,ముదిగొండ మాగి ముఖేష్:

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరో ఉద్యమానికి సంసిద్ధం చేయడానికై ఎమ్మార్పీఎస్



వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాటుకై ముదిగొండ ఎమ్మార్పీఎస్ %ఆ% ఎంఎస్పి అనుబంధ సంఘాలు, మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జీలు నూకల నాగేశ్వరరావు, అధ్యక్షతన జరిగిన సమావేశంలో లంజపల్లి భద్రయ్య ఇంచార్జి అధ్వర్యంలో ఆదివారం నూతన మండల కమిటీల నిర్మాణ సదస్సును మండల కేంద్రమైన ముదిగొండలోని నవతేజ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బొడ్డు అనిల్ మాదిగను, ఎంఎస్పి మండల అధ్యక్షులుగా పడిశాల నాగేశ్వరరావు మాదిగలను, మండల యువజన అధ్యక్షులుగా నారు పొంగు జానీ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ అన్న మాదిగ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగానే ముదిగొండ మండలం మాదిగల ఐక్యతలో ముందుండని రిజర్వేషన్ అమలుకై మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు క్రమశిక్షణతో పని చేయాలని, ఎవరికి రాజకీయలతో సంబంధం లేకుండా ఉండాలని, జాతీయ ప్రయోజనాల కోసం, జాతీయ ఉద్యమం కోసం పోరాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరవైనాలుగు మందితో నూతన కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన మండల కమిటి నిర్మాణ సదస్సులో మండల పరిధిలోని అయా గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులుఈ కార్యక్రమంలో ఎంఎస్పి సీనియర్ నాయకులు గుడూరి వీరస్వామి మాదిగ, వీహెచ్ పియస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుపా ఉపేందర్ మాదిగ, అన్నెపోంగు జయరాజు మాదిగ, ఊటుకూరి లక్ష్మణ్ మాదిగ, నారపోంగు కిరణ్ మాదిగ, లంజపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, అడపా నాగేంద్రబాబు మాదిగ, గుంజులూరి నరేష్ మాదిగ, కందుకూరు రాకేష్ మాదిగ, నారపోంగు శ్రీను మాదిగ, బంక నాగేశ్వరరావు మాదిగ, రాయబారపు రాము మాదిగ, రాయబారపు రమేష్ మాదిగ, బొడ్డు వెంకటేశ్వర్లు మాదిగ, జొన్నలగడ్డ నాగరాజు మాదిగ, కట్టకూరు నాగరాజు మాదిగ,

గుర్రం సంగయ్య మాదిగ, కట్టకూరు ఉపేందర్ మాదిగలతో నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 01

మండలంలోని చెర్లపాలెం గ్రామ తెలంగాణ ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చెర్లపాలెం గ్రామ సిఐటియు అనుబంధ సంఘమైన తెలంగాణ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా చెవుల మహేష్, ఉపాధ్యక్షుడిగా ఎండి యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దబోయిన శ్రీను, కోశాధికారిగా చిట్టిమల్ల వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా ధర్మారపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ధర్మారపు యాకూబ్, ముఖ్య సలహాదారులు కే రామచంద్రారెడ్డి, ధర్మారపు వీరస్వామి, ధర్మారపు సుధాకర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని తెలుపుతూ ఈ పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. యూనియన్ లోని సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారపు శ్రీనివాస్,దాసరి సంపత్, పులుగుజ్జు రామచందర్, షేక్ సయ్యద్,బన్నీ,అశోక్, శ్రావణ్, సూరి, మహేందర్, శ్రీను, ఆనంద్, చంద్రశేఖర్, సింగారపు యాకయ్య, సముద్రాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం

## కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్

ఫోకస్ న్యూస్, కూకట్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 01:




యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు అభినందనీయమని, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని పార్టీ కార్యాలయంలో పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్ హాజరై నిర్వాహకులను అభినందించారు. ప్రస్తుత సేవలు భవిష్యత్తులోనూ కొనసాగాలని అవి పేద ప్రజలకు మరింతగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

**1.50 లక్షల ఎల్ఓసి అందజేత.**

కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన వి. అరుణ %ఎ/శీ% వీర రాజు కు హాట్నార్ రావడంతో మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ను సంప్రదించగా, బండి రమేష్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1 1,50,000 చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కు, బండి రమేష్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య అరుణ్ మస్తాన్ రెడ్డి, అరుణ్, మువ్వ, సత్యనారాయణ, శివ చౌదరి, రమణ, మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షునిగా జిలుకర దామోదర్

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 01

తొర్రూరు మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా జిలుకర దామోదర్ , గౌరవ అధ్యక్షులుగా మునుకుంట్ల యాకయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పొన్నం సంపత్, కోట్ల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా బోయిన మల్లేష్, కార్యదర్శిగా మేకల వెంకన్న, కోశాధికారిగా పెదగాని సమ్మయ్యలు నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జలగం అశోక్ , ఏపూరి నాగరాజు, వడ్లకొండ కుమార్ తదితరులు ఉన్నారు. నూతన యూనియన్ ప్రతినిధులను మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావులు అభినందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు జిలుకర దామోదర్ మాట్లాడుతూ…స్థానికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో మోటారు వాహనాల డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. మోటార్ వాహనదారులకుసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పావలా వడ్డీకే రు ణాలు ఇవ్వాలని, డ్రైవర్లకు ఇంటిస్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మోటారు ఓనర్లు, డ్రైవర్ల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన ఓనర్లు, డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మాజీ అధ్యక్షుడు వడ్లకొండ కుమార్, భూసాని శ్రీశైలం, ప్రతినిధులు పాల్గొన్నారు.



## చెంచుపెంటల్లో దుప్పట్లు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

### - సిబిఎం ట్రస్ట్ సహకారముతో పంపిణీ

### -పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 1



నల్లమల్ల ప్రాంతంలో చెంచుల ప్రజల స్థితుగతులను తెలుసుకునేందుకు తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసూరి అనసూయ సీతక్క నల్లమల్ల ప్రాంతంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి పర్యటించడం జరిగినది. ఈ సందర్భంగా నల్లమల్ల ప్రాంతంలో ఉన్నటువంటి చెంచుపెంటల్లో భాగంగా వటువర్లపల్లి సార్లపల్లి కుడి చింతలబైలు అప్పాపూర్ బైరాపూర్ పెంటల్లో ఉన్న చెంచు ప్రజల కోసం వారి అభివృద్ధి ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చెక్కుడు అనురాధ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క చెంచు ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్ గ్రామ సర్పంచ్ చత్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిపిఎం ట్రస్ట్ సభ్యులు వివిధ శాఖల ప్రభుత్వాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

## శ్రీశైల క్షేత్రంలో శ్రీ మల్లికార్జున స్వామికీ ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సీతక్క

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 1



జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల మల్లన్న పుణ్యక్షేత్రంలో ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసూరి అనసూయ సీతక్క, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ కృష్ణతో కలిసి కార్తీకమాసాని సందర్భంగా మల్లికార్జున స్వామి కి, భ్రమరాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కకు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ కు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రంగం సిద్ధం



## క్రీడాకారుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 01:

తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్ లోని సిఖ్ విలేజ్ ధోబిఘాట్ గ్రౌండ్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడానికి రంగం సిద్ధం చేసింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సిఖ్ విలేజ్ ధోబిఘాట్ గ్రౌండ్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించబోయే స్పోర్ట్స్ కాంప్లెక్స్ గురించి స్థానిక క్రీడాకారులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ… ఇటీవలే జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చి స్థానిక ఎమ్మెల్యే మరియు కంటోన్మెంట్ సిఇవో తో కలిసి ఈ గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం యువత, క్రీడాకారుల అభిప్రాయం సేకరించడం కోసం ఈ రోజు స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు ఉదయమే గ్రౌండ్ కు చేరుకుని క్రీడాకారులతో చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. ముఖ్యంగా క్రీడాకారులు క్రికెట్ ప్రాక్టీస్ కు పిచ్ లు, బాట్మింటన్ కోర్టులు, స్విమ్మింగ్ పూల్, వాకర్స్ మరియు సీనియర్ సిటిజన్స్ కోసం వాకింగ్ ట్రాక్, వ్యూవర్స్ గ్యాలరీ, వాటర్ ఫెసిలిటీ, టాయిలెట్లు ఇలా అన్ని సదుపాయాలతో అన్ని రకాల క్రీడలకు ప్రోత్సాహం అందించేలా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం ఉండాలని క్రీడాకారులు అభిప్రాయపడ్డారు. క్రీడాకారుల అభిప్రాయాలు సేకరించిన ఎమ్మెల్యే గారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఇస్తుందని, హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయాలని పట్టుదలగా ఉందని అన్నారు.

అందుకే ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఆధునిక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుతామని అన్నారు. ప్రభుత్వ నిధుల సరిపోక పోతే తన సొంత నిధులను కూడా కేటాయిస్తానని అన్నారు. అలాగే ప్రతి ఏడాది క్రీడాకారులను ప్రోత్సహించడానికి టోర్నమెంట్లను కూడా నిర్వహిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



### - పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 1

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క అన్నారు. ఆదివారం అచ్చంపేట మండలంలోని ఐనోల్ గ్రామం నుండి కన్య తండా వరకు కోటి యాభై లక్షల వ్యయంతో నిర్మించే బీటి రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతర మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందాలనే సంకల్పంతో బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. వెనుకబడిన నల్లమల్ల ప్రాంతం అభివృద్ధి దిశలో ముందుకు సాగాలని సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కృషి చేస్తున్నారని ఆయనకు పూర్తి సహాయ సహకారాలు అందించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉషా కిరణ్ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో లంబాడ చెంచులు ఎరుకల కులస్తులు జీవిస్తున్నారని వారి బలోపేగానికి రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ప్రత్యేక చర్యలు తీసుకొని కృషి చేస్తారని ఆయన ఆశాభావ వ్యక్తం చేశారు. నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండి రిజర్వేషన్ పెంచుకుందాం

### యూనిటీ ఆఫ్ కంటోన్మెంట్ మాల నేతలు పిలుపు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 01:



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో మాలల సింహ గర్జనకు, యూనిటీ ఆఫ్ కంటోన్మెంట్ మాల ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని సంఖ్య రవీందర్ తెలిపారు. పికెట్ లోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ మహనీయులకు పూలమాలవేసి సింహ గర్జన సభకు కంటోన్మెంట్ లోని మాలల ఐక్యతను చాటుతూ సభలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాల నేతలు కేడి రమేష్, సుస్మిత శంకర్ రావు, నలిని వెంకట్రావు, భాగ్యమ్మ, సానాది శ్రీనివాస్, సాయికుమార్, బొమ్మల సతీష్ కుమార్, ఉదయ్ కుమార్, నర్సింగ్ రావు, పెంట శ్రీహరి, యాదగిరి, రావుల సతీష్, మహేందర్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టూవీలర్ మెకానిక్ యూనియన్ జిల్లాఅధ్యక్షునిగా మండ విక్రమ్ గౌడ్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 01



మహబూబాబాద్ లో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో గత రెండుసంవత్సరాలుగా టూవీలర్ మెకానిక్ సంఘానికి విక్రమ్ గౌడ్ చేసిన ఉత్తమసేవలను గుర్తించి , రెండవసారి కూడా ఏకగ్రీవంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా మండ విక్రమ్ గౌడ్ ను సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ఉపాధ్యక్షుడిగా వెన్ను అనిల్ కుమార్, సమ్మెట వెంకన్న, ప్రధానకార్యదర్శిగా సముద్రాల మధు, కోశాధికారిగా వెన్ను శివశంకర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు మండ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ… నా మీద నమ్మకంతో టూవీలర్ మెకానిక్ యూనియన్ జిల్లాఅధ్యక్షునిగా వరుసగా రెండవసారి ఎన్నికకు సహకరించిన సీనియర్,జూనియర్ మెకానిక్ సభ్యులకు పేరుపేరున కృతజ్ఞలు తెలిపారు.

# సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా విజయం

## రాణించిన శుభ్‌మన్ గిల్, నితీష్ కుమార్ రెడ్డి

ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్‌కు ముందు ప్రెసిడెంట్ ఎలెవన్‌తో జరిగిన సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(62 బంతుల్లో 7 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(32 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 42), వాషింగ్టన్ సుందర్(36 బంతుల్లో 5 ఫోర్లతో 42 నాటౌట్), యశస్వి జైస్వాల్(59 బంతుల్లో 9 ఫోర్లతో 45) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. దాంతో ఈ సన్నాహక మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండు రోజుల ఈ వామప్ మ్యాచ్‌లో తొలి రోజు వర్షంతో తుడిచిపెట్టుకుపోయిన విషయం తెలిసిందే. కాన్‌బెరాలో శనివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో టాస్ వేయడానికి కూడా కుదరలేదు. దాంతో అంపైర్లు తొలి రోజును ఆటను రద్దు చేశారు. రెండో రోజు అయిన ఆదివారం వర్షం లేకపోవడంతో 50 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఆడేందుకు ఇరు జట్లు అంగీకరించాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ప్రధాని ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ సామ్ కోన్‌స్టాస్(97 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్‌తో 107) సెంచరీతో రాణించగా.. టేయిలెండర్ హన్నో జకోబ్స్(60 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 61) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. భారత బౌలర్లలో హర్షిత్ రాణాతో పాటు ఆకాశ్ దీప్(2/58) రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి ఒక్క వికెట్ దక్కలేదు. ఈ సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ చేయలేదు. అనంతరం భారత్ 46 ఓవర్లలో 5 వికెట్లకు 257 పరుగులు చేసి గెలుపొందింది. కేఎల్ రాహుల్(27), రవీంద్ర జడేజా(27) పర్వాలేదనిపించగా.. మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ(3) తీవ్రంగా నిరాశపరిచాడు. సర్ఫరాజ్ ఖాన్(1) కూడా వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయాడు. ఈ సన్నాహక మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్ బ్యాటింగ్ చేయలేదు.ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్ జరగనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి ఐదు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అంతకుముందు టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా (4/44) నిప్పులు చెరిగాడు. వర్షం అంతరాయం కారణంగా 50 ఓవర్లకు కుదించిన ఈ పింక్ బాల్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత బౌలర్ల ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రధాని ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ సామ్ కోన్‌స్టాస్(97 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్‌తో 107) సెంచరీతో రాణించగా.. టేయిలెండర్ హన్నో జకోబ్స్(60 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 61) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. భారత బౌలర్లలో హర్షిత్ రాణాతో పాటు ఆకాశ్ దీప్(2/58) రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి ఒక్క వికెట్ దక్కలేదు. ఈ సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ చేయలేదు.రెండు రోజుల ఈ వామప్ మ్యాచ్‌లో తొలి రోజు వర్షంతో తుడిచిపెట్టుకుపోయిన విషయం తెలిసిందే. కాన్‌బెరాలో శనివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో టాస్ వేయడానికి కూడా కుదరలేదు. దాంతో అంపైర్లు తొలి రోజును ఆటను రద్దు చేశారు. రెండో రోజు అయిన ఆదివారం వర్షం లేకపోవడంతో 50 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఆడేందుకు ఇరు జట్లు అంగీకరించాయి. టాస్ గెలిచిన రోహిత్ శర్మ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆట ప్రారంభమైన కాసేపటికే వర్షం అంతరాయం కలిగించింది. అరగంట అంతరాయం తర్వాత ఆట తిరిగి ప్రారంభమవ్వగా.. భారత బౌలర్లు తమ పనిని మొదలుపెట్టారు. ఓపెనర్ మ్యాట్ రేన్‌షా(5) సిరాజ్ ఔట్ చేయగా.. ఆ మరుసటి ఓవర్‌లోనే జయ్‌డెన్ గుడ్‌విన్(4)ను ఆకాశ్‌దీప్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జాక్ క్లేటన్(40)తో కలిసి సామ్ ఆదుకున్నాడు. మూడో వికెట్‌కు 109 పరుగులు జోడించి ప్రమాదకరంగా మారిన ఈ జోడీని హర్షిత్ రాణా విడదీసాడు. జాక్ క్లేటన్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన రాణా.. అదే ఓవర్ చివరి బంతికి క్రీజులోకి వచ్చిన ఓలీవర్ డేవిస్(0)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తన మరుసటి ఓవర్‌లో బంతి వ్యవధిలోనే కెప్టెన్ జాక్ ఎడ్వర్డ్స్(1), సామ్ హార్పర్(0)లను పెవిలియన్ చేర్చి కోలుకోలేని దెబ్బతీసాడు. 6 బంతుల వ్యవధిలోనే హర్షిత్ రాణా 4 వికెట్లు తీయడం గమనార్హం. దాంతో పీఎమ్ ఎలెవన్ 133 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఎయిడెన్ ఓ కార్నర్(4) ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయడంతో ఆ జట్టు ఆలౌట్ దిశగా సాగింది.కానీ హన్నో జాకోబ్స్(61) అసాధారణ బ్యాటింగ్‌తో 8వ వికెట్‌కు 65 పరుగులు జోడించడంతో పీఎమ్ ఎలెవన్ 200 పరుగుల మార్క్‌ను దాటగలిగింది.

# ఆదివాసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి సీతక్క





## - పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటిన ప్రతినిధులు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 1**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి నల్లమల్ల ప్రాంతంలో అటవీశాఖా వారి సఫారీ వాహనంలో పర్యటన అప్పాపూర్, బైరాపూర్ ఫలహాబాద్ యు పాయింట్ పర్యటించి దానిలో భాగంగా అప్పాపూర్ గ్రామంలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థుల యొక్క సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదేవిధంగా ఈ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అనే విధాలుగా సహకారం తెలియజేస్తూ సాయంత్రం వేళల్లో ఆదివాసి గిరిజన విద్యార్థులు, అచ్చంపేట, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు దంపతులు డాక్టర్ చెక్కుడు అనురాధ వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి లతో కలిసి భోజనం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసి విద్యార్థులతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా విద్యార్థులకు నాణ్యతమైన భోజనము అందించాలని సంబంధిత శాఖ గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్ తెలియజేయడం జరిగినది. ఇంత లోతట్టు ప్రాంతమైన గిరిజన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందుకు గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి చత్రు నాయక్, ఏసియంఓ డి తిరుపతి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి లను అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణంలో చెట్ల మొక్కలను నాటడం జరిగినది. తధానంతరం అప్పాపూర్ పెంటల్లో ఉన్నటువంటి ఆదివాసి చెంచు ప్రజలతో సమావేశమై దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా ఈ నల్లమల్ల ప్రాంతాన్ని పర్యటక కేంద్రాలుగా అభివృద్ధి చేసే దిశగా నల్లమల్ల ప్రాంత వాసి అయిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి నల్లమల్ల ప్రాంతానికి పర్యాటక కేంద్రంగా గుర్తించే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖ అధికారులు, అటవీశాఖ



అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కాశన్న యాదవ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ లక్ష్మణ్ నాయక్,మననూర్ మాజీ ఎంపీటీసీ శ్రీను,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జనకు తరలిన వెళ్లిన మాలలు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 1**

హైదరాబాద్ ప్రేరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జన బహిరంగ సభకు అచ్చంపేట నియోజకవర్గం లోని అచ్చంపేట అమరాబాద్ లింగాల చారకొండ బలమూరు ఉపునుంతల వంగూరు పదర మండలం నుండి మాల మహానాడు రాష్ట్ర నాయకులు కొంద మల్లికార్జున్ ఆధ్వర్యంలో దాదాపుగా పదివేల మంది మాలలు, మాల ఉద్యోగస్తులు, మహిళలు విద్యార్థులు, 300 వాహనాల్లో తరలి వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా మాల ప్రజలు అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించే మాలల సింహగర్జనకు బయలుదేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాలల ఉద్యోగ సంఘం డివిజన్ అధ్యక్షులు కే అంజనేయులు, బాలస్వామి, రవీందర్, జీవన్, జనార్ధన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పుష్ప టికెట్ రేట్ల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుష్ప 2 టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్‌లలో, మల్టీప్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది.

డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.20 మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు



18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.



# వీరమల్లులో పవన్ బిజీబిజీ

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# వడ్డీతో సహా వస్తుంది.. గుర్తు పెట్టుకో : నయన

దక్షిణాది సినీరంగంలో నయనతార-ధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్-నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. మూడు సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. అక్కడ మొదలైన వివాదం ధనుష్ వరుసగా ఇస్తున్న కోర్టు నోటీసులతో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# ఓటీటీలోకి మట్కా

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.

